

ఉప్పల్ లక్ష్మీనగర్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపి.. సన్మానిస్తున్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులు



కాప్రా డివిజన్, గాంధీనగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

# ఇంటింటికి తిరుగుతూ.. పథకాలు వివరిస్తూ..

- ఉప్పల్‌లో జోరందుకున్న ప్రచారం..
- కారు గుర్తుకు ఓటేయాలని కరపత్రాల పంపిణీ..
- బీఆర్ఎస్ అభ్యర్థి బండారికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు..



నాచారం డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, నాయకులు

రామంతాపూర్, అక్టోబర్ 25 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది.. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు వివరిస్తూ.. పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. అలాగే ప్రలు ప్రాంతాల్లో అభ్యర్థి బండారికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఇందులో భాగంగా బుధవారం నాచారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ కాలనీ, బాపూజీనగర్, సరస్వతీ కాలనీ, తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నేతలు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిం చారు. సంవత్సర కాలంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ గురించి ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

***బండారి లక్ష్మారెడ్డికి మద్దతు..***

ఉప్పల్ లక్ష్మీనగర్ కాలనీలోని డైమండ్ ప్రింటింగ్ ప్రెస్‌ను ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలు బుధవారం సందర్శించి.. కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండారికి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలెగ్జాండర్ మద్దతు ప్రకటించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్స్ కృష్ణ, విజయ్, శ్రీనివాస్, ఆదినారాయణ, వైజాగ్‌శీను, నాగేశ్వర్‌రావు, చంద్రమౌళి, శివారెడ్డి, రామకృష్ణ, జహాంగీర్, బీఆర్ఎస్ నాయకులు రాములు, రాజు, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

***కాప్రా డివిజన్‌లో..***

కాప్రా, అక్టోబర్ 25: కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి జై కొడుతూ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ బస్తీలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బీఆర్ఎస్ జిందాబాద్, కారు గుర్తుకే మన ఓటు, బండారి లక్ష్మారెడ్డిని గెలింపించాలని నినాదాలు చేశారు. బస్తీలో ప్రతి ఇంటివారిని పలుకరిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని, బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బైరి నవీన్‌గౌడ్, ఎన్.మహేశ్, బైరి భాస్కర్‌గౌడ్, ఇంద్రయ్య, కొప్పుల కుమార్, సోమ్‌నాథ్, మచ్చపాండు, వంశరాజ్ మల్లేశ్, చందు, భిక్షపతి, ఎండీ గౌస్, ఎండీ అలీ, గణేశ్, గిరుకబాయి సురేఖ, సరోజ, భాను, తదితరులు పాల్గొన్నారు.

***రామంతాపూర్ సాబేరా నగర్‌లో..***

రామంతాపూర్, అక్టోబర్ 25 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం బుధవారం రామంతాపూర్ సాబేరా నగర్‌లో మైనార్టీ నేత జహంగీర్ ఆధ్వర్యంలో సమావేశమైనారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు పలు పథకాలు అమలవుతున్నాయన్నారు. కాలనీలు ఎంతో అభివృద్ధి సాధించాయన్నారు. పేదల అభివృద్ధికి బీఎల్ఆర్ ట్రస్టు కృషి చేస్తూ, చాలామందికి ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కేసీఆర్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. బీఎల్ఆర్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నర్సింహారెడ్డి, ఫారుఖ్, అశ్వక్, బాల్‌రాజ్, సర్‌ఫ్రాజ్, హలిమా, షబానా, సత్తార్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, గాంధీనగర్ బస్తీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తల బృందం



రామంతాపూర్ సాబేరానగర్‌లో సమావేశమైన మైనార్టీ నాయకులు

## మార్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు

### ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, అక్టోబర్ 25 : మార్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ చౌరస్తాలో గుడి మధుసూదన్‌రెడ్డి, బాణాల విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గర్భ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్, మల్లాపూర్, నాచారం కళ్యాణపురిలోని మార్వాడీ సోదరీ సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్వాడీలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఆసరగా నిలుస్తున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మీకు ఎలాంటి ఆపద ఉన్నా నేను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సాయిజన్ శేఖర్, రవీందర్‌రెడ్డి, జల్లి మోహన్, కొంపల్లి రాజు, మార్వాడీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మార్వాడీల గర్బ కార్యక్రమంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

## బీఎల్ ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం..



మృతుడు కృష్ణగౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఎల్‌ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు

మల్లాపూర్, అక్టోబర్ 25 : మల్లాపూర్ డివిజన్ , మర్రిగూడెంకు చెందిన బూడిది కృష్ణగౌడ్ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధులు మృతుడి బంధువులకు రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్ ఏఎంఓహెచ్‌గా డాక్టర్ వెంకటరమణ

కాప్రా, అక్టోబర్ 25 : కాప్రా సర్కిల్ ఏఎంఓహెచ్‌గా డాక్టర్ వెంకటరమణను నియమిస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు సర్కిల్ ఏఎంఓహెచ్‌గా పనిచేసిన డాక్టర్ స్వప్నారెడ్డి పేరెంట్ డిపార్ట్‌మెంట్‌కు తిరిగి వెళ్లడంతో ఆమె స్థానంలో ఇన్‌చార్జిగా ఉప్పల్ సర్కిల్‌లో డిప్యూటీ ఈఈ (ఎస్‌ఎండబ్ల్యూ)గా విధులు నిర్వహించే చందన వ్యవహరించిన సంగతి తెల్సిందే. సికిందరాబాద్ లోని గాంధీ హాస్పిటల్‌లో సీఏఎస్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్.వెంకటరమణను కాప్రాసర్కిల్‌కు ఏఎంఓహెచ్‌గా నియమించారు. దీంతో కాప్రాసర్కిల్‌కు పూర్తిస్థాయి శానిటేషన్ బాస్ లేని కొరత తీరనుంది.

## అమరవీరుల సంక్షేమాన్ని అన్ని పార్టీలు మ్యానిఫెస్టోలో చేర్చాలి

కాచిగూడ,అక్టోబర్ 25: తెలంగాణ అమరవీరుల సంక్షేమాన్ని బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ అన్నారు. బుధవారం నింబోలిఅడ్డాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉన్నదని, వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని పేర్కొన్నారు. అమరవీరుల సంక్షేమాన్ని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చితే వారి కుటుంబాలు కొంతమేరకైనా బాగుపడుతాయని పేర్కొన్నారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, అక్టోబర్ 25: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వి వరాల ప్రకారం.. సుమారు 50 ఏండ్లున్న గుర్తుతెలియని వ్యక్తి బుధవారం డబీర్‌పుర–మలక్‌పేట రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడు నషం రంగు పూలచొక్కా, తెల్ల ప్యాంట్ ధరించి, 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ కోసం 9948695948 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.



ఎస్‌వీ నగర్ రోడ్డు నంబర్ 7, నాగారం శ్రీఅభయాంజనేయ సాయి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం అమ్మవారి విగ్రహాన్ని శామీర్‌పేట చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లూరి కేశవులు నాయుడు, ఎన్నం భిక్షపతి, ఆంజనేయులు, కృష్ణప్రసాద్, ఆలయ అర్చకులు దరూరి హరికృష్ణమాచార్యులు, కాలనీవాసులు లక్ష్మి, నాగనీలిమ, శాంతి, భాగ్యాదేవి, దీపిక, మంజుల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.